659) ముఖారి

ప॥ మొదలెతెలియవలె మోసపోక మానవలె। పదిలపు యోగికైనా బ్రహ్మకైనాను॥

చ॥ అలుగులపై బడితే నాయాలు దాకకుండునా।కలికిసతులచూపులు కాడకుండునా।
యిల దోడుదొక్కితేను యెండించకుండునా।చెలులయిండ్లకు బోతే చిక్కించకుందురా॥

చ॥ చిచ్చు గాగిలించుకొంటే చిమిడించకుండునా।గచ్చుబరస్త్రీలపొందు కాచకుండునా।
తచ్చి విషముమింగితే తలకెక్కకుండునా।పచ్చిసతులవలపు భ్రమయించకుండునా॥

చ॥ తెగి సముద్రము జొచ్చితే లోబడకుండునా।మొగి నింతులమాటలు ముంచకుండునా।

**********************************************************************************************



**********************************************************************************************

తగు శ్రీవేంకటేశ్వరుదాసుడై గెలిచితేనే।సగతున నివి యెల్లా బంపుసేయకుండునా॥